సమ్మర్‌కు సిద్ధం .!

-డిమాండ్ పెరిగినా.. ఇబ్బందులు రాకుండా చర్యలు
-అదనంగా మరో 1500 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు
-లోడ్ ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో డిటిఆర్‌ల కెపాసిటీ పెంపు
-ఈఏడాది100 ఎంయూలకు చేరే అవకాశం ఉన్నట్లు అంచనా

హైదరాబాద్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త: ఇటీవల ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్‌శాఖ తగిన ఏర్పాట్లు చేస్తుంది. వేసవి ప్రారంభానికి ముందే గ్రేటర్ జోన్‌పరిధిలోని విద్యుత్ తీగలు తనిఖీ చేయడంతోపాటు అవసరమైన చోట కొత్తవిద్యుత్ లైన్లు వేస్తుంది. గతేడాది సైతం ఫిబ్రవరి నుంచే విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో విద్యుత్‌డిమాండ్ ఎంతపెరిగినా అంతరాయాలు తలెత్తకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అందించేలా డిస్కం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈనేపథ్యంలో టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫారుఖీ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విద్యుత్‌తీగలు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వాహణపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. లోడ్ ఎక్కువవగా ఉన్న ప్రాంతాల్లో కొత్తడిటిఆర్‌లు ఏర్పాటు చేసి కెపాసిటీ పెంచడంతోపాటు..దాదాపు 1500డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. అలాగే చెట్లకొమ్మలు వంటివి తొలగించి లైన్లకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. గ్రేటర్ పరిధిధిలోని 9సర్కిళ్లలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ఫీడర్లను విభజిస్తూ కొత్త ఫీడర్లను అందుబాటులో తెచ్చి వాటి కెపాసిటీని పెంచారు. అవసరమైన చోట 33కెవి, 11కెవి, యుజి కేబుల్, ఏబి కేబుల్‌లను ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం లో వేసవి కాల సన్నాహక చర్యల్లో భాగంగా చేపట్టిన పనుల్లో హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలో 35 11కెవీ ఫీడర్లు 149 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచడంతోపాటు అదనంగా డిటిఆర్‌లను ఏర్పాటు చేశారు. అలాగే హబ్సి గూడ సర్కిల్ పరిధిలో 11 కేవీ ఫీడర్ల 90 ఏర్పాటు చేయగా 33 కేవీ ఫీడర్లను 14ఏర్పాటు చేశారు. అలాగే 14 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 545 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచారు. సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో 11 కేవీ ఫీడర్ల 127 ఏర్పాటు చేసి 33 కేవీ ఫీడర్ల 4 ఏర్పాటు చేశారు. 25 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 232 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచారు. అలాగే సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో11 కేవీ ఫీడర్లు 49 ఏర్పాటు చేసి 33 కేవీ 7 ఫీడర్ల ఏర్పాటు చేశారు. 23 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 309 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచారు. బంజారా హిల్స్ సర్కిల్ పరిధిలో 11 కేవీ ఫీడర్ల 46 ఏర్పాటు చేసి , 73 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచారు. అలాగే రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలో 11 కేవీ ఫీడర్ల 67, 33 కేవీ ఫీడర్ల 9 ఏర్పాటు చేశారు. 24 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ,171 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచారు. హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలో 11 కేవీ ఫీడర్లు 18, 6 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ,137 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచి అదనంగా వివిధ పనులు చేపట్టారు.

ఈఏడాది 100 మిలియన్ యూనిట్లకు చేరే అవకాశం...

మండుతుననన ఎండలతో గ్రేటర్‌లో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరగుతుంది. ఫిబ్రవరి మొదటివారం నుంచే రికార్డు స్థాయిలో ఎండలు తీవ్రత ఉండటంతో అదేస్థాయిలో కరెంట్ వినియోగం పెరుగుతుంది. పరిస్థితి ఇలానే ఉంటే ఫిబ్రవరి చివరవరకు 80మిలియన్ యూనిట్లు మార్చి నెలాఖరుకు 100 మిలియన్ యూనిట్లు దాటే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు. గతేడాది ఏప్రిల్ -మేనెలల్లో అత్యధికంగా 90మిలియన్ యూనిట్ల విద్యుత్ నమోదైతే ఈసారి మాత్రం మార్చి,ఏప్రిల్ నెలల్లోనే దాన్ని అధిగమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో ఏప్రిల్ చివరినాటికి 90-100 యూనిట్ల చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా గ్రేటర్‌లోని 9సర్కిళ్లలో 62లక్షల విద్యుత్‌కనెక్షన్లు ఉండగా అందులో 5లక్షలకుపైగా గృహవినియోగదారులు ఉన్నారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగగం గణనీయంగా పెరగడానికి నగర శివారు ప్రాంతల్లో కొత్త ఇండ్ల నిర్మాణంతోపాటు భారీ హౌసింగ్ ప్రాజెక్టులు, పంరిశ్రమల ,వ్యాపార కార్యకలాపాలు పెరుగుతుండటంతో ప్రతిఏడాది గతేడాదికంటే 20శాతం అధికంగా డిమాండ్ పెరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు.

ప్రమాదకర స్థాయికి ఎయిర్ క్వాలిటీ

-అనారోగ్య సమస్యలున్న వారికి మరింత ప్రమాదకం
-ఇండస్ట్రియల్ ఏరియాల్లో అధ్వాన పరిస్థితులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కాలుష్యం తీవ్రస్థాయికి చేరి వాతావరనంలో ప్రాణవాయువు పడిపోతోంది.నగరంలోఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆన్ హెల్త్ కండీషన్‌ను చూపిస్తోంది. సాధారణంగా ఉండే ఎయిర్ కన్‌స్ట్రక్షన్, ఇండస్ట్రియల్ పొల్యూషన్‌కు పొగమంచు కూడా తోడవడంతో సమస్య మరింత తీవ్రంగా మారింది. ఇలాంటి వాతావరణం జనాల అనారోగ్యంతో ఉన్న వారికి మరింత ప్రమాదకరమని పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు. అస్తమా, ఇతర ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు, షుగర్, బీపీ లాంటివి ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఇలాంటి వాతావరణం కారణంగా అరోగ్యంగా ఉన్నవారికి సైతం కొత్త జబ్బులు వచ్చే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు.

మూడు రెట్లు ఎక్కువగా పొల్యూషన్..

మరోవైపు వెహికల్ పొల్యూషన్‌తో ఎయిర్ క్వాలిటీ ఆధ్వాన్నంగా మారుతోంది. ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఈ సమస్య అధికంగా ఉంటోంది. 50 నుంచి 100 మధ్యలో ఉండాల్సిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సిటీలోని అనేక ఏరియాల్లో 100 నుంచి 150 మధ్య ఉంది. అన్ హెల్థీ ఎయిర్ క్వాలిటీని చూపిస్తోంది. డబ్ల్యూ హెచ్‌వో సూచించిన ఎయిర్ క్వాలిటీ పీఎం 2.5(కాలుష్య కారకాలు) ప్రమాణాల కంటే సిటీలో 3.1 రేట్ల ఎక్కువగా ఉన్నట్లు హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సైట్‌లో పేర్కొంది.నగరంలోని జీడిమెట్ల, నాచారం, ఉప్పల్, పాశమైలారం, మల్లాపూర్, గడ్డిపోచారం,కుత్బుల్లాపూర్, చర్లపల్లి, గాజులరామారం,బాచుపల్లి,పటాన్‌చెరు వంటి పలుప్రాంతాల్లో ఫార్మసీకి చెందిన బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీలు, కెమికల్ ఫ్యాక్టరీల నుంచి వెలువడే కెమికల్స్ కారణంగా ఈ ప్రాంతాల్లో పరస్థితి దారుణంగా ఉంటోంది.

ఫ్యాక్టరీల నుంచి గ్యాస్, పొగ...

ఫ్యాక్టరీల నుంచి వెలువడే గ్యాస్, పొగ కలిసి ఏర్పాటే పొగ, దీంతో పాటు వెహికల్స్ నుంచి వచ్చే పొగ కారణంగా చాలా మంది ఊపిరితిత్తుల సంబంధిత సమస్యల బారిన పడుతున్నారని డాక్టర్లు చెపుతున్నారు. గతంలో పోలిస్తే ప్రస్తుతం ఈ తరహా కేసులు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. వీటితో పాటు తీవ్రమైన తలనొప్పి, సైనస్, కంటి సమస్యలు, వీక్ నెస్ వంటి హెల్త్ ఇష్యూస్ వస్తున్నాయని బాధితులు పేర్కొంటున్నారు. ఉదయం చలి..మధ్యాహ్నం ఎండలు నెకలకొన్న నేపథ్యంలో చలి కారణంగా చర్మ సంబంధిత వ్యాధులైన అలర్జీ, వాంతులు వంటి సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వెహికల్స్ ఎక్కువతుండటంతో..

వెహికల్స్ సంఖ్య పెరగడమే పొల్యూషన్‌కు ప్రధాన కారణమని పర్యావరణ వేత్తలు అంటున్నారు. నగరంలో కోటికిపైగా జనాభా ఉండగా, వాహనాల సంఖ్య సుమారు 86లక్షలకు చేరింది. వీటిలో 70 శాతం వరకు టూవీలర్స్ ఉండగా, 10 శాతం కార్లు ఉంటాయని, మిగతావి ఆటోలు ఇతరత్రా వెహికల్స్ అని ట్రాన్స్‌పోర్టు అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి ఏడాది బైకుల రిజిస్ట్రేషన్ 15శాతం, కార్ల రిజిస్ట్రేషన్లు 10 శాతం పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. ఈ వెహికల్స్ నుంచి వెలువడే పొగతో గాలిలో కాలుష్య తీవ్రత పెరిగిపోతోంది.

రెసిడెన్షియల్ ఏరియాల్లో చెత్తను తగులపెట్టొద్దు..

ఇండస్ట్రియల్ ఏరియాలో వెహిల్స్ పరిశ్రమల నుంచి వెలువడే కెమెకల్ గ్యాస్ వల్ల అక్కడి జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. మరోవైపు జిహెచ్‌ఎంసి, శివారు ప్రాంతంలోని మున్సిపల్ ఏరియాల్లో చెత్తను కాలుస్తున్నారు. దీనివల్ల కూడా పొల్యూషన్ ఏర్పడుతోంది. ప్రభుత్వం వీటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని, పాత వెహికల్స్ కారణంగా రెట్టింపు పొల్యూషన్ అవుతోంది. పాత వెహికిల్స్‌ను తీసేయాలని 2003 లో సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అది ఇంప్లిమెంట్ కావడంలేదని పలువురు పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

అక్రమ నిర్మాణాలు కూలుస్తున్న దృశ్యం

నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ సర్వే నెంబర్ 295లో పలు అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేశారు. తహసిల్దార్ పూల్ సింగ్ ఆదేశాల మేరకు, ఆర్ ఐ నరేందర్ రెడ్డి సిబ్బందితో కలిసి వెళ్లి అక్రమంగా నిర్మించిన రెండు రూమ్‌లతో పాటు మూడు బెస్మెంట్లను కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఎంతటి వారైనా అక్రమ నిర్మాణాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన వాటర్ ట్యాంకర్... ఒకరు మృతి

గచ్చిబౌలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : మితిమీరిన వేగంతో దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ ద్విచ క్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా కొల్లూరు మండలం చెన్నూరుకు చెందిన పి.గోపాలక్రిష్ణ(33) గత ఐదేళ్ల క్రితం నగరానికి వలస వచ్చి కూలిపని చేసుకుంటూ గౌలిదొడ్డి కేశవనగర్‌లో నివాసం ఉంటున్నాడు. గతకొన్ని రోజుల క్రితం డ్రంక్ ఆండ్ డ్రైవ్ చేస్తూ గోపాలక్రిష్ణ పోలీసులకు దొరికి పోవడంతో కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయమై గురువారం శ్రీకాంత్ (30) అనే వ్యక్తిని తీసుకొని కూకట్‌పల్లి కోర్టుకు వెళ్లి తన టివిఎస్ మోపెడ్ మీద తిరిగి వస్తున్నాడు. మజీద్‌బండ మీదుగా గౌలిదొడ్డి వైపు వస్తున్న గోపాలక్రిష్ణ మోపెడ్‌ను మజీద్‌బండ సమీపంలో వెనుక నుంచి వేగంగా దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ (టిఎస్07 యుఈ6710) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన గోపాలక్రిష్ణ అక్కడికక్కడే మృతిచెందగా, శ్రీకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని గోపాలక్రిష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, గాయపడిన శ్రీకాంత్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వ్యవసాయ వర్సిటీతో ఇండో క్లైమేట్ సెన్స్ అవగాహన ఒప్పందం

అత్తాపూర్ ఫిబ్రవరి6,ప్రభాతవార్త :

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ల మధ్య ఈరోజు ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ లోని పి జె టీ ఏ యూ ఆవరణలోని అగ్రి హబ్ కార్యాలయంలో ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి .ఈ . సి హెచ్ విద్యాసాగర్, ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి రామచంద్ర లు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. నేలలోని పోషకాల స్థాయిలని గుర్తించే సెన్సార్లు పై కలిసి పని చేసేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం . బలరాం, సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్మెంట్ సంచాలకులు డాక్టర్ కె .పి వాణి, నేలల ఆరోగ్యం, యాజమాన్యం విభాగాధిపతి డాక్టర్ ఏ . మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగూడలో తల్లి కొడుకులపై కత్తులతో దాడి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెట్టుగూడలో దారుణం చోటుచేసుకుంది. మెట్టుగూడలో నివాసం ఉంటున్న రేణుక (56), ఆమె కుమారుడు యశ్వంత్ (30)లపై నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని చిలకలగూడ పోలీసులు పలు కోనాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే సీసీ ఫుటేజీని పరిశీలించారు.

హైదరాబాద్ వార్త

సబ్బండ వర్గాల సంక్షేమానికి సిఎం కృషి

- మీ సిఎం... మీ సర్కారు... మీకోసం పనిచేస్తుంది
- పదేళ్లు సిఎంగా రేవంత్‌రెడ్డి కొనసాగుతారు
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- బండ్లగూడ కార్పొరేషన్ నూతన భవనం ప్రారంభం



నూతన కార్యాలయంలో కమీషనర్ శరత్‌చంద్రను కూర్చోబెట్టి అభినందిస్తున్న స్పీకర్, మంత్రి, ఎమ్మెల్యే.

నార్సింగి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిషలు కష్టపడుతున్నారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రూ.13.కోట్లతో నిర్మించిన బండ్లగూడ కార్పోరేషన్ నూతన భవనం, అలాగే రూ.6.కోట్ల 30లక్షలతో నిర్మించిన వాటర్ ఫిల్టర్ బెడ్‌లను చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి,మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కలెక్టర్ నారాయణరెడ్డి, కమీషనర్ శరత్‌చంద్రలతో కలిసి ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభావేదిక నుంచి ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల నిరంకుశ పాలనలో రియల్ ఎస్టేట్, నీటి వసతి, నిధులు, నియామకాలన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేని స్థితిలో సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిని గాడిన పెడుతున్నారన్నారు. ప్రత్యేక అసెంబ్లీని ఏర్పాటు చేసి బిసి కుల గణన, ఎస్సీల రిజర్వేషన్లపై తీర్మాణం చేయడం జరిగిందని, వీటికి చట్టబద్ధత కల్పించేందుకు సీఎం ప్రత్యేక కసరత్తు చేస్తున్నారన్నారు. చెరువులను పరిరక్షించేందుకు, కబ్జా పాలు కాకుండా ఉండేందుకే హైడ్రా పని చేస్తుందని వివరించారు. మూసీ సుందరీకరణతో హైదరాబాద్‌కు టూరింజం పెరుగుతుందన్నారు. మీ సిఎం... మీ సర్కారు... మీ కోసం పని చేస్తుందని స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. అనంతరం చీఫ్‌విప్ మహేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులు మాట్లాడుతూ ఏకకాలంలో రూ.2.లక్షల రైతు రుణమాఫి చేసి చూపించామని, రూ.12.వేలను రైతు భరోసాగా ఇస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు, రూ.500.కే సిలిండర్, జీరో కరెంటు బిల్లు నెరవేర్చామని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను త్వరలోనే ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. సన్న బియ్యంను రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తామని తెలిపారు. కృష్ణా, గోదావరి, మంజీరా నీటిని తీసుకు వచ్చి హైదరాబాద్ ప్రజలకు నీటి కరువు లేకుండా సరఫరా చేస్తున్నామన్నారు. గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలలో గోదావరి నీటిని నింపి మూసీని జీవనదిగా మారుస్తామని వివరించారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇళ్లు కూడా ఇవ్వని బిఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు మేమిస్తుంటే కుళ్లుకుంటున్నారన్నారు. వేసవిలో నిటి ఇబ్బంది రాకుండా చూస్తున్నామన్నారు.

మూసీ పరివాహక ప్రజలు భయపడ వద్దు : ప్రకాశ్‌గౌడ్

మూసీ పరివాహక ప్రజలు ఎవరూ భయపడవద్దని, ఏ ఒక్కరికి అన్యాయం జరుగకుండా చూసే బాధ్యత మాది అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. అంకిత భావం, పట్టుదలతో పని చేసి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వేలాది కోట్లను వెచ్చించి మౌళిక వసతులైన సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, మంచినీటి పైప్ లైన్, పార్కులు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్లు, నూతన పాఠశాల భవనాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంపులు నిర్మించామన్నారు. అందుకే ప్రజలు వరుసగా నాలుగోమారు నన్ను అసెంబ్లీకి పంపించారని, ప్రజల రుణం తీర్చుకునేందుకు నిరంతరం పని చేస్తున్నాన్నారు. జంట జలాశయాలైన గండిపేట, హిమాయత్ సాగర్‌లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సిఎంను కోరామని, త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు మల్లేష్ ముదిరాజ్, వేణుగౌడ్, సహకార సంఘం చైర్మన్లు రాందాస్, టి.కృష్ణ, మాజీ మేయర్లు మహేందర్‌గౌడ్, లతా ప్రేమ్‌గౌడ్, మాజీ కార్పోరేటర్లు సాగర్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కె.రామకృష్ణారెడ్డి, క్యాతం అశోక్ యాదవ్, కృష్ణారెడ్డి, ఆర్.నర్సిహ్మ, సురేష్‌గౌడ్,ఎ.నరేష్ కుమార్, పాండు తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ పోతే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

-సిపి సుధీర్ బాబు -మూడు కోట్ల విలువైన 1016 మొబైల్ ఫోన్లు రికవరీ

నేరేడ్ మెట్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త : తస్కరించ బడిన మొబైల్స్‌ను తక్కువ ధరకు విక్రయిస్తుంటే కొనుగోలు చేయరాదనీ, అలాంటి సంఘటన ఎక్కడైనా చోటు చేసుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ప్రజలను కోరారు.గురువారం రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసులు గత నెల రోజుల్లో సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా 1400 మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. మూడు కోట్ల రూపాయల విలువగల 1016 సెల్ ఫోన్ లను బాధితులకు ఇచ్చే కార్యక్రమాన్ని నేరెడ్ మేట్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఫోన్ పోయిన వెంటనే సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు,నమోదు చేయడం వల్ల ఆ ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఆయన ప్రజలకు సూచించారు.ప్రజలు తమ మొబైల్ పోయిన వెంటనే ఈ పోర్టల్‌లో కంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు రాచకొండ కమిషనరేట్‌లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలియజేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ని ఎల్‌బీ నగర్ డివిజన్ - 655 ఫోన్లు, మల్కాజిగిరి డివిజన్ - 290 ఫోన్లు, భువనగిరి డివిజన్ - 71 ఫోన్లు రికవరీ చేశారు. మొబైల్ ఫోన్ గల్లంతైన వెంటనే సి.ఐ.ఎస్.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు వేగంగా స్పందించి ఫోన్‌ను తిరిగి ఇవ్వగలుగుతారని సుధీర్ బాబు తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పోలీసులపై మరింత నమ్మకం పెరిగింది : బాధితుడు శ్రీధర్

తాను మూడు నెలల క్రితం రాత్రి 11 గంటల సమయంలో సరూర్నగర్ నుంచి ఎల్బీనగర్కు వస్తుండగా తన ఫోన్ను పోగొట్టుకున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. పోయిన పోను మళ్ళీ పోలీసులు తనకు అప్పగించడంతో చాలా సంతోషంగా ఉందని పోలీసుల విధి నిర్మాణాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు.

సెల్ఫోన్ను బర్త్ డే గిఫ్ట్ గా తన భర్త ఇచ్చాడు... పెళ్లిరోజు పోయింది... పోలీసుల సహకారంతో తన భర్త అమూల్యమైన గిఫ్ట్ ను పొందగలిగాను. ఓ మహిళా తన ఆనందాన్ని పోలీసుల ముందు వ్యక్త పరిచింది.

అభివృద్ధి పనులతో ప్రజా సమస్య పరిష్కారం

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః పుట్ పాత్ వ్యాపారుల విషయంలో అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని, ఇబ్బందులు పెట్టవద్దని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం పద్మారావు నగర్‌లోని పార్క్ వద్ద 12.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, వెంకటాపురం కాలనీలో 42 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు, 3 లక్షల రూపాయల వ్యయంతో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలోని పార్క్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులను తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతలు ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పుట్ పాత్, వీధి వ్యాపారులంతా నిరుపేదలని వారి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అధికారులను కోరారు. చిన్న చిన్న వ్యాపారాలే వారి కుటుంబాలకు జీవనాధారం అని చెప్పారు. వ్యాపారుల పట్ల అధికారులు ఇదే విధానాన్ని కొనసాగిస్తే వారికి మద్దతుగా పోరాటం చేసే విషయాన్ని పరిశీలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, డీసీ సమ్మయ్య, డీఈ ఆంజనేయులు, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, వెంకటేష్, ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్, రమణ, ముక్కా శ్రీనివాస్, గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వే మళ్ళి జరపాలి : ఎమ్మెల్యే తలసాని డిమాండ్.

కుల గణన సర్వేను తిరిగి నిర్వహించాలని మాజీమంత్రి, సనత్ నగర్ లీలితి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 2014 సంవత్సరంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 3,54,77,544 మంది పాల్గొనగా, 16 లక్షల మంది తమ వివరాలు ఇచ్చేందుకు నిరాకరించి సర్వేలో పాల్గొనలేదని అధికారిక లె

హైవే టోల్ పాస్ నిర్ణయం అభినందనీయం

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: హైవే టోల్ పాస్‌లు ప్రవేశపెట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఎంతో అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. గురువారం కవాడిగూడలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదికి వార్షిక టోల్ గేట్ పాస్ మూడు వేలుగా, జీవితకాలపు పాస్ (15 సంవత్సరాలకు) 30వేలుగా ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తూన్నట్లు కేంద్ర మంత్రి గడ్కరీ ప్రకటించటాన్ని యావత్ భారతీయులు స్వాగతిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకే ఇది ఎంతో సౌలభ్యంగా ఉంటుందని, ఈ పాస్‌లతో పదే పదే రీచార్జి చేసుకునే అవసరం ఉండదని, టోల్ గేట్స్ వద్ద వాహనదారులు నిరీక్షించాల్సిన ఇబ్బంది కూడా ఉండదని అన్నారు. కొత్త వాహనాలు కొనే ముందే జీవిత కాలపు పాస్‌లను కొనే విధంగా ఉంటే వాహన దారులకు ఇంచా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. టోల్ గేట్స్ వద్ద ప్రయాణీకుల సౌలభ్యం కోసం నిబంధనల ప్రకారం అన్ని వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రైనేజీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : కొంతం దీపిక

మారేడ్‌పల్లి ఎల్.శంకర్ నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి డ్రైనేజీ, ఓపెన్ నాలా సమస్యలతో తమ బస్తీ మురికినీటితో జలమయం అవుతుందని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమె జిహెచ్ఎంసి, జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

న్యూ అల్లాపూర్‌లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తాము అన్ని వేలల అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తగిన విధంగా కృషి చేయటం జరుగుతుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు. బస్తీలో జేకే పాయింట్ నుంచి కూబా మజీద్ చౌరస్తా వరకు డ్రైనేజీ సమస్య ఉందని అదేవిధంగా పలు గల్లీలలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పనులు చేపట్టడంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించ వద్దని ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించే దిశగా తాము అహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డీ గౌసుద్దీన్ ఏతః రంజిత్ వాటర్ వర్క్స్ మేనేజర్ అన్వేద్, సయ్యద్ నజీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

క్వాజా వెంకటదాసు దర్గా వార్షికోత్సవం

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : బోరబండలోని క్వాజా వెంకటదాసు దర్గా(పీలి దర్గా) 38వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఆరాధన ఉత్సవాల సందర్భంగా దర్గా ప్రాంతంలో రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి ముస్తాబు చేశారు. ప్రతి ఏట శివరాత్రికి 20 రోజుల ముందు ఆరాధన ఉత్సవాలను నిర్వహించటం ఆనవాయితీ వివిధ మతస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనటం వలన పీలి దర్గా ఉత్సవాలు మత సామసరస్యాన్ని చాటుతున్నాయని ట్రస్టు చైర్మన్ ఇ.శ్రీనివాస్ గౌడ్ చిస్తి తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వట్ పల్లిలో కొలువైన హజరత్ సయ్యద్ షామహమ్మద్ క్వాజా ఆయుబ్ సాహెబ్ చిల్లా చిస్తి ఉన్‌నయిబి కలందర్ మీర్జాయి రహ్మతుల్లా అలయ్ దర్గాకు ప్రతి రూపాల్ని సైట్3లో 38 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి శివరాత్రికి ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. నగరంలోని ఆగాపుర, బోయగూడ దర్గాలకు చెందిన పీఠాధిపతులు హాజరయ్యారు. భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలతో పాటు కురాన్ పటనం ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు భోజనంతో పాటు వసతులను ఏర్పాటు చేశారు. గురువారం ముగింపు సందర్భంగా సమాప్త ఆరాధన, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

సమాజంలోని ప్రతిఒక్కరూ చదువుకోవాలి

-చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ

చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీకి మెమోంటోను ప్రధానం చేసన్తున్న మదీనా మిషన్ హైస్కూల్ డైరెక్టర్ మహ్మద్ ఖాలీద్ అన్సారీ

చార్మినార్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ ఒక్కరూ చదువు కోవాలని చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ అన్నారు. పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో గురువారం మదీనా మిషన్ హైస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులకు ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ సర్టిఫికెట్లతో పాటు మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమ శిక్షణ,పట్టుదల తో చదువుకోవాలని తెలిపారు. బహదూర్‌పుర మండలం ఉప విద్యాశాఖాధికారి కె.పొయ్య నాయక్ మాట్లాడుతూ నేడు విద్యలో పోటీ బాగా పెరిగిందని విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను ఆధిరోహిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ఘాన్సీ బజార్ డివిజన్ ఎంఐఎం ఇంఛార్జి సాహిల్ అక్బర్,మదీనా మిషన్ హైస్కూల్ డైరెక్టర్ మహ్మద్ ఖాలీద్ అన్సారీ పలు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

గుడికి అని వెళ్లిన మహిళ అదృశ్యం

ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: గుడికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన మహిళ కనిపించకుండా పోయిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం బండి ప్రవీణ్‌కుమార్(37) తన భార్య అశ్విని (27), ఇద్దరు పిల్లలతో కలసి కవాడిగూడలోని తాళ్లబస్తీలో నివసిస్తున్నాడు. ఈనెల 4వ తేదీ ఉదయం అశ్విని గుడికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లింది. గుడికి వెళ్లిన అశ్విని తిరిగి రాకపోవటంతో ప్రవీణ్‌కుమార్ తెలిసిన ప్రదేశాలలో, బంధువులు, స్నేహితులను విచారించినా ఫలితం లేకపోవటంతో ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

బిసిలను అన్ని రకాలుగా మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

-బిసిలను తగ్గించడానికి సిఎం సామాజికవర్గానికి చెందిన పెద్దల హస్తం ఉంది

-పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్-బిసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అన్ని రకాలుగా మోసగించిందని పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, బీసీ ఎంప్లాయిస్ ఫెరడేషన్ విమర్శించింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొ. తిరుమలి, ప్రొఫెసర్ సింహాద్రి, దేవళ్ల సమయ్య, సతీష్‌కొట్టేలు మాట్లాడారు. సమగ్ర కులగణనలో బీసీలను కావాలనే విస్మరించారన్నారు.. 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణనలో 51 శాతం ఉన్న బీసీలు 2024 నాటికి పెరగాలని, కాని సుమారు 40 లక్షల మంది జనాభా తగ్గినట్లు నివేదికలో ఇచ్చారని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగానే చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసి ఆరు పత్రాల్లో అన్ని అబద్దాలే ఉన్నాయని, బీసీలతో పాటు ఎస్సీ, మైనార్టీలు తగ్గినట్లు పేర్కొన్నారని, ఇది ఎంత వరకు సమంజసమన్నారు. సమగ్ర కులణనకు ముందు కనీసం నిపుణుల సలహా తీసుకోలేదని, మొదటిగా డెడికేటెడ్ కమిటీ ద్వారా చేస్తామని చెప్పి, ఆ తర్వాత బీసీ కమిషన్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్లు మురళీమనోహర్, తిరుమలి, సింహాద్రి, సమ్మయ్య, సతీష్‌కొట్టే తదితరులు

ద్వారా చేస్తామని ప్రకటించారని, చివరకు ప్లానింగ్ కమిషన్ ద్వారా కులగణన చేపట్టారన్నారు. ఇందులోనూ అగ్రకులానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించారని, బీసీలు తగ్గిపోవడానికి ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో పూర్తిగా భ్రష్టుపట్టిందని, అసెంబ్లీ చూస్తేనే వారి పాలనకు అద్దం పడుతుందన్నారు. సమగ్ర సర్వేలో ప్రభుత్వంతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ హామీని ప్రకటించిన ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ కూడా ఫేయిల్ అయ్యారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం ఓసీల సంఖ్య పెంచారని ఆరోపించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ సింహాద్రి, దేవళ్ల సమయ్య , ప్రొఫెసర్ రాధాకృష్ణ, తుల్జారాంసింగ్, ప్రొఫెసర్ నరేంద్రబాబు, పృథ్వీరాజ్‌యాదవ్, సతీష్‌కొట్టె తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారానే విద్యార్థుల నైపుణ్యత పెంపొందుతుంది : శివరాత్రి యాదగిరి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ప్రధానభూమిక పోషిస్తాయని తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశభవిష్యత్ క్రీడలపైనే ఆధారపడి వుందన్నారు. విద్యార్థులు శారీరక, మానసిక వికాసానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీల నిర్వాహణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేట్ నిర్వాహణతో విద్యార్థుల శక్తిసామర్థ్యాలను పెంపొందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలను మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిటరల్ స్పోర్ట్స్ మీట్‌లో కార్పొరేటర్లు రావుల శేషగిరి రావు, మంత్రి సత్యనారాయణ, భారతీయ జనతాపార్టీ మేడ్చెల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి భరత్

క్రీడాపోటీలను జెండా ఊపి ప్రారంభిస్తున్న టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, అసోసియేషన్ ప్రతినిధులు

సింహ్మారెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, కాంటెస్టెడ్ శాసనసభ్యులు సంజీవరావు, ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస చారి, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, నర్సిరెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి నాగరాజ్, కోశాధికారి పరుశరామ్ గౌడ్ పాల్గొన్నారు. గురువారం లిటరల్ స్పోర్ట్స్‌మీట్‌లో భాగంగా 100మీటర్ల రన్నింగ్, డిస్ప్లే, మార్చిఫాస్ట్, వ్యాసరచణ పోటీలు, డ్రాయింగ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి : మంత్రి సీతక్క

ఎలక్ట్రిసిటీ దివ్యంగ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న సీతక్క, శ్రవణ్‌కుమార్, రోషన్, సాంబశివరావు తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త: దివ్యంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. గురువారం ప్రజాభవన్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ దివ్యంగ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న దివ్యంగుల సమస్యలను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్తానని తెలిపారు. యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు శ్రవణ్ కుమార్, ఇందూర్ రోషన్ లు దివ్యంగ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ల విషయం లో తమకు ప్రాధాన్యత దక్కేలా చూడాలని, దివ్యంగుల కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి సాంబ శివరావు, గౌతమ్ నాగ్, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాస సందర్భంగా మక్కామసీదులో ఏర్పాట్లు చేయాలి

యాకుత్‌పుర,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : రంజాన్ మాసంలో పాతబస్తీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని చార్మినార్ నియోజక వర్గం ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న రంజాన్ మాసం సందర్భంగా గురువారం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,ఎమ్మెల్సీ రెహ్మత్ బేగ్, బల్దియా, విద్యుత్,వాటర్ వర్క్స్ , మైనార్టీ విభాగం,పోలీస్ శాఖకు చెందిన అధికారులతో కలిసి చారిత్రక మక్కామసీదును సందర్శించారు. అనంతరం మక్కామసీదు సూపరిండెంట్ కార్యాలయంలో అధికారులతో జరిగిన సమావేశంలో చార్మినార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్కామసీదులో జరగ వలసిన అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించి రంజాన్ మాసం ప్రారంభానికి ముందు పూర్తి చేయాలని వివిధ శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న,టిఎస్‌పిడిసిఎల్ సౌత్ జోన్ ఎస్ఈ సోమి రెడ్డి,చార్మినార్ డిఇ శ్రీధర్,చార్మినార్ ఏసిపి చంద్రశేఖర్ ,చార్మినార్ ఇన్‌స్పెక్టర్ పి.చంద్రశేఖర్,చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్,చార్మినార్ ఎడిఇ మహ్మద్ మక్సూద్‌తో పాటు బల్దియా,వాటర్ వర్క్స్ ,విద్యుత్,పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు,ఘాన్సీ బజార్ డివిజన్ ఎంఐఎం ఇంఛార్జి సాహిల్ అక్బర్,మక్కామసీదు సూపరిండెంట్ ఎంఎ ఖాదర్ సిద్దిఖీలు పాల్గొన్నారు.

చాంద్రాయణగుట్టలో ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయాలి

చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్

యాకుత్‌పుర,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను గురువారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. పాతబస్తీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని బోయ నగేష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను కోరారు. ఈ విషయమై చైర్మన్ మెట్టు సాయి కుమార్ సానుకూలంగా స్పందించారని,ఫిష్ మార్కెట్ ఏర్పాట విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెసుకెళ్తానని హామి ఇచ్చారని బోయ నగేష్ తెలిపారు.

'ప్రాణాపాయం' నుండి కాపాడేదే హెల్మెట్

-బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

వాహనంలో హెల్మెంట్ వుండికూడా ధరించకపోవడం ఎంతటి ప్రమాదానికి కారణమనే విషయమై అవగాహణ అవసరమని బాలానగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ హనుమంతరావు వివరించారు. గురువారం రాత్రి ప్రత్యేక డ్రైవ్‌ను జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్‌తో కలిసి ప్రత్యేకకార్యక్రమాన్ని నిర్వహించి అవగాహణ కల్పించారు. అపరాధ రుసుము లేదూ,,శిక్షలు, జరిమానాలు అంతకంటేలేవు. కానీ పోలీసులు హెల్మెంటులేకుండా వాహనాలు నడిపే ద్విచక్రవాహనదారులను నిలిపి వివిధ అంశాలపై వాహనదారులకు వివరించి తెలిపారు. హెల్మెంట్ లేకుండా వచ్చినవారికి, హెల్మెంట్‌లు వుండికూడా ఉపయోగించకుండా వాహానానికి ఏలాడదీసినవారితో పాటు హెల్మెంట్‌లను అప్పటికప్పుడు తెచ్చుకునేలా చర్యలు తీసుకుని దాని ప్రాముఖ్యతను వాహనదారులకు కూలంకశంగా బాలానగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ హనుమంతరావు వివరించారు. ఈసందర్భంగా ప్రజల్లో పూర్తి అవగాహణ కలిగేవరకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్‌కు ఆదేశించారు. హెల్మెంట్‌లను అప్పటికి అప్పుడు కొనుగోలు చేసేకన్నా ప్రతిహోణ దారుడు హెల్మెంట్ ధారణ ఒక సాధారణ విషయంగా గుర్తించి వినియోగించాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాతబస్తీలో డిసిఎం డ్రైవర్ దారుణ హత్య

చార్మినార్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఓ డిసిఎం డ్రైవర్ దారుణ హత్యకు గురైన సంఘటన గురువారం బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ కథనం ప్రకారం.....పాతబస్తీ ఇంద్రా నగర్‌కు చెందిన షేక్ షాబాజ్ (24) వృత్తి రీత్యా డిసిఎం డ్రైవర్‌తో పాటు లేబర్ పనులు చేస్తుంటాడు. అదే బస్తీకి చెందిన ఆజం అలీ (23). అయూబ్ (22). అమీర్ (23)లు షేక్ షాబాజ్ స్నేహితులు. స్నేహితులు కూడ లేబర్ పనులు చేస్తుంటారు. కాగా గురువారం సాయంత్రం మూడు గంటల సమయంలో షేక్ షాబాజ్‌కు ఆజం అలీతో చిన్న విషయమై గొడవ జరిగింది. కొంత సమయం తర్వాత తాగి వచ్చిన ముగ్గురు స్నేహితులు షేక్ షాబాజ్‌ను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని శ్మశాన వాటికకు తీసుకెళ్లారు. అక్కడ షాబాజ్ అతని ముగ్గురు స్నేహితులు గొడవ పడ్డారు. ముగ్గురు స్నేహితులు కలిసి డిసిఎం డ్రైవర్ షాబాజ్‌ను కత్తితో పొడవటంతో సంఘటన స్థలంలోనే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన షేక్ షాబాజ్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. హత్య చేసిన నింధితులు పరారీలో ఉన్నారు. ఈ కేసును బండ్లగూడ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాంకుపై నుంచి దూకేందుకు మహిళ యత్నం ..రక్షించిన పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

వాటర్ ట్యాంకుపైకెక్కిన ఓ మహిళ కిందకు దూకుతానంటూ హల్చల్ చేసిన ఘటన.. జగద్గిరిగుట్ట సమీపంలోని వెంకటేశ్వరనగర్లో చోటు చేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట సమీప వెంకటేశ్వరనగర్లో రాధిక (40) తన పదేండ్ల కుమారుడితో కలసి నివాసముంటోంది. ఒంటరి మహిళ అయిన ఆమె తరచూ ఇంటి యజమానులు, కల్లు కంపౌండ్లవద్ద, పరిచయస్తులతో గొడవ పడేది. తనకు ఇతరులు అన్యాయం చేశారంటూ పలుసార్లు పోలీస్ స్టేషన్ వచ్చి హడావుడి చేసేది. ఈ నేపథ్యంలో గురువారం తన కుమారుడికి ఆధార్‌కార్డు ఇవ్వాలంటూ స్థానికంగా ఉన్న ఈసేవ కేంద్రానికి వెళ్లింది. బర్త్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలతో దరఖాస్తు చేయాలని ఈసేవ కేంద్రంలోని సిబ్బంది సూచించారు. అవేవీ లేకుండా ఆధార్ ఇవ్వాలని వాదనకు దిగింది. ఆపై తన కుమారుడిని వెంటపెట్టుకుని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయ పరిసరాల్లోకి వెళ్లింది. సమీపంలోని వాటర్ ట్యాంకు పైకెక్కిదూకుతానని బెదిరించింది. అక్కడివారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు చేరుకోగా ట్యాంకర్‌పై వేలాడుతూ కనిపించింది. దీంతో పోలీసులు ఆమెకు నచ్చజెప్పి రెయిలింగ్ నుంచి పైకిలాడారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి మరోసారి ఇలాంటి ప్రయత్నాలు చేయవద్దని కౌన్సిలిర్గ్ ఇచ్చారు.

ఈనెలాఖరులో " ఎస్సీ రిజర్వేషన్ల విజయోత్సవ సభ "

-ఖర్గే, రాహుల్ గాంధీలకు ఆహ్వానం : దేవని సతీష్ మాదిగ

హైదరాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణపై సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించుకుంటామని అందు ఈనెలాఖరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఈ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ లు ఆహ్వానిస్తామని ఎమ్మార్పీఎస్ ఫౌండర్ సెక్రటరీ, కాంగ్రెస్ అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ...వర్గీకరణ పేరుతో రాజకీయాలు చేయడం మందకృష్ణ మాదిగ ఇకనైనా మానుకోవాలని సూచించారు. మాదిగల జీవితాలలో వెలుగులు నింపిన నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ కావడం మందకృష్ణకు ఇష్టం లేదని వర్గీకరణ అయితే అయన దుకాణం మూసుకు పోతుందన్న భయంతో ఉన్నారన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు మాదిగ బిడ్డలను ఒకే అంశంపై మభ్యపెట్టి సమస్య పరిష్కారం అయినా ఇంకా గిల్లికజ్జాలు పెట్టే ఆలోచనలో ఉన్నాడని మండిపడ్డారు. పోరాటాలతో అలసిపోయిన

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న సతీష్‌మాదిగ, స్వామి, మేరీ తదితరులు

మాదిగ బిడ్డలను అభివృద్ధి వైపు అడుగులు వేసేలా సహకరించాలని యావత్ మాదిగ సమాజం వర్గీకరణ పూర్తి అయిందని సంతోషం వ్యక్తం చేస్తుంటే మందకృష్ణ నేతకాని, మాల కులాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మందకృష్ణకు చిత్తశుద్ధి ఉంటే బిజెపి పాలిత రాష్ట్రాల్లో వర్గీకరణ చేసేలా ఒత్తిడి చేయాలని సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. నెలాఖరులో నిర్వహించే జయోత్సవ 20 లక్షల మంది ఈసభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నేతలు చింత స్వామి మాదిగ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో రహదారుల పక్కన బెల్టుషాపులు

-ఉదయం 6 గంటల నుంచే మద్యం విక్రయాలు

-దాడులు చేసి పోలీసులకు అప్పగించిన జీహెచ్ఎంసీ సిబ్బంది

గచ్చిబౌలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కొండాపూర్‌లోని ఓ ప్రధాన రహదారి పక్కన తోపుడు బండి మీద మద్యం విక్రయిస్తూ, పక్కనే ఉన్న గుడిసెల్లో బెల్టుషాపు నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచే మందుబాబులకు మద్యం అందుబాటులో ఉంచి విక్రయాలు చేపడుతున్నారు. రహదారి పక్కన ఉన్న ఈ తోపుడు బండ్ల తొలగింపు కోసం వెళ్లిన జీహెచ్ఎంసీ సిబ్బంది బెల్టుషాపులను గుర్తించి గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని 92మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఓ మహిళను అదుపులోకి

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టింది : పద్మారావు గౌడ్

అడ్డగుట్టలో 91 మందికి కళ్యాణ లక్ష్మి చెకు ్కలను అందజేసిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, కాంగ్రెస్ నేత ఆదం సంతోష్ తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ.పద్మారావు గౌడ్‌కు తెలిపారు. గురువారం అడ్డగుట్ట రియోపాయింట్ వద్ద 91 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్,అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్ కుమార్, మారేడ్‌పల్లి తహశీల్దార్ బీమయ్య గౌడ్, గ్రేటర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రవేశపెట్టిన 6 పథకాలతో పాటు కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై తక్షణమే బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

అడ్డగుట్టలో రసాభాసగా సాగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

-బిఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు మధ్య వాగ్వాదం

-ఇరు వర్గాలను శాంతింపజేసిన పోలీసులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న 91 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ అడ్డగుట్టలో రసా బసాగా సాగింది. ఓవైపు కాంగ్రెస్ నేతలు,మరో వైపు బిఆర్ఎస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ పాల్గొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధానాలను ఎండగట్టారు. లక్షల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ అప్పులు చేయడంతో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన పథకాల అమల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను వచ్చే జిహెచ్ఎంసి,అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, బిఆర్ఎస్ యువ నేతలు రామేశ్వర్, గౌడ్, లింగాని శ్రీనివాస్, నక్క మధు, కాంగ్రెస్ నేతలు గంట రాజు సాగర్, గణేష్ యాదవ్, ఆదం సృజన్‌లు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కంటోన్మెంట్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో వీధి వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం కంటోన్మెంట్‌లోని వీధి వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులు వేధిస్తున్న సమస్యలను ఆయన దృష్టి కి తెచ్చారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు పరిసర ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌లపై జీవనం కొనసాగిస్తున్న టైపిస్ట్‌లు, స్టాంప్ వెండర్స్, చిరువ్యాపారులు జీవనోపాధి కోల్పోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు అక్కడి నుంచి ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేయడంతో గత్యంతరం లేక ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని తన దృష్టికి తెచ్చారని ఆయన తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి,ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

డ్రగ్స్ నివారణ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్న ఎసిపి నర్సింగ్‌రావు,సిఐలు లాల్‌మాదర్,శ్రీనివాస్‌చారిలు

బేగంబజార్,ఫిబ్రవరి 6ప్రభాతవార్త: కళాశాల స్థాయి నుంచే ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని హెచ్ఎన్‌పిఎస్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ నర్సింగ్‌రావు అన్నారు.గురువారం హన్‌మాన్‌టేకిడిలోని ప్రగతి మహా విద్యాలయంలో ఏర్పాటు చేసిన డగ్ర్ నివారణపై విద్యార్థులు,విద్యార్థినీలతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇన్‌స్పెక్టర్లు లాల్‌మాదర్,శ్రీనివాస్‌చారి,కళాశాల అధ్యాపకులతో కలిసి ఎసిపి నర్సింగ్‌రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిషేద్ధిత డ్రగ్స్‌ను తరిమి కొట్టాలనిపిలుపు నిచ్చారు.విద్యార్థులు చదువుల పేరిట కొంత మంది డ్రగ్స్‌కు అలవాటు పడి తమ విలువైన జీవితాన్నికోల్పోతున్నట్లు తెలిపారు.మత్తుపదార్థాలను అరికట్టేందుకుగాను ప్రభుత్వం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లుచెప్పారు.ముఖ్యంగా కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు,విద్యార్థినులు,కళాశాల యాజమాన్యాలు కూడాఅప్రమత్తంగా ఉండాలన్నారు.మత్తు పదార్థాలను అమ్మకాలు చేసే వారి సమాచారం అందించేందుకుగాను ట్రోల్‌ఫ్రీనెంబర్ 1908నెంబర్‌కు సమాచారం అందించవచ్చునన్నారు.సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న విద్యార్థులు,విద్యార్థినులను,ఎన్.సి.సి విద్యార్థులతోపాటు కళాశాలఅధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేసిన సిఎంకు ధన్యవాదాలు

9 శాతం రిజర్వేషన్‌లతో కృష్ణమాదిగ తృప్తి చేందాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:ఎస్సీ వర్గీకరణ అంశంలో సిఎం రేవంత్‌రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి అమోదించినందుకు మాదిగ హక్కుల దండోరా కృతజ్ఞ తలు తెలిపింది. ఇందుకు పూర్తిగా సహకరించిన మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మాదిగ శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, తదితరులకు దండోరా ధన్యవాదాలు తెలిపింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్‌మాదిగ, సలహాదారులు డా.పేరుమాండ్ల రామకృష్ణ, బుగ్గ మైసయ్య తదితరులు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఎక్కువగా 9 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తే సంతోషం చెందకుండా మంద కృష్ణమాదిగ 10 శాతం రిజర్వేషన్‌లు కావాలని మాదిగలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో వర్గీకరణకు బీజం పడినందున కృష్ణమాదిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళి లక్ష డప్పుల కార్యక్రమం చేపట్టాలని వారు సూచించారు.

సామాజిక సాధికారత సాధనలో రేవంత్‌రెడ్డి దేశానికే ఆదర్శం : గుంజ శ్రీనివాస్

హైదరాబాద్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో కులగణన నిర్వహించి దేశ చరిత్రలో బిసిలను గుర్తించడమే కాకుండా వారిని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అడుగులేస్తున్న ముఖ్యమంత్రి లక్ష్యసాదకుడు అని ఆయన పేర్కొన్నారు. నగరంలోని వడ్డెర సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కెసిఆర్ సామజిక అన్యాయానికి పాల్పడగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా వర్గాల సాధికారత కోసం నిబద్ధతతో అడుగులేస్తున్నారని అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

దేశంలోనే మొట్ట మొదటి సారిగా బిసికుల గణన చేపట్టి దశబ్దాల కాలంగా వెనకబాటుకు గురైన వెనకబడి తరగతుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. కుల గణన చేపట్టడంలో ఇతర రాష్ట్రల ముఖ్యమంత్రి ఎవరూ చేయలేని సాహాస్యాన్ని సిఎం చేశారని తెలిపారు. అంతే కాకుండా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి కుల గణన వివరాలను అధికారి కంగా ప్రకటించడమే కాకుండా దేశ వ్యాప్తంగా కుల గణనను చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదింపజేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన సాహసవంతుడన్నారు. అసెంబ్లీ ఎన్ని కల సందర్భంగా కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ ప్రకారం అధికారం చేపట్టిన ఏడాది లోపే కులగణనకు శ్రీకారం చుట్టడమే కాకుండా 52 రోజుల పాటు అత్యంత శాస్త్రీయంగా కుల గణన చేపట్టి పూర్తి చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డిదే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడమే కాకుండా ఒకవేళా న్యాయ స్థానాల్లో చట్ట పరమైన చిక్కులు ఎదురైతే ప్రస్తుతానికి పార్టీ పరంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తామని అసెంబ్లీ వేదికగా ప్రకటించడం, బిసి సామాజిక వర్గాల వారి వారి జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడమే రేవంత్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు.

తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి

కార్యక్రమంలో పాల్గొన్న నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి

చిక్కడపల్లి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి అని నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ గ్రంథాలయ పితామహుడు వట్టికోట ఆళ్వారు స్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సంస్థ కార్యదర్శి పి.పద్మజతో కలిసి ఉపేందర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి అని, ప్రజలకు ఆయన చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంస్థ కార్యదర్శి పి.పద్మజ మాట్లాడుతూ రాబోయే తరాలకు ఆయన చరిత్ర స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. సాహిత్యం ప్రజలవద్దకు వెళ్లకుండా, సాహిత్యమే ప్రజలవద్దకు చేరువచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎల్ ఇంచార్జ్ సుబ్బలక్ష్మి, కవిత, మహేశ్వరి, ఉమా, యాదమ్మ, అవినాష్ రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, టి.రామ్మోహన్, పి.సుఖేష్ కుమార్, కృష్ణారెడ్డి, అశోక్, ముత్యం జంగారెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

సమావేశంలో పాల్గొన్న వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభు తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. కె. ప్రభు అధ్యక్షతన అకాడమిక్ కౌన్సిల్ మీటింగ్ గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఉస్మానియా యూనివర్సిటీ నామినీలుగా ఆచార్య డి. కరుణాసాగర్, ఆచార్య డి. శ్రీరాములు, ఆచార్య సైదా తాలత్ సుల్తానా, డా.ఎస్. శ్రీనివాసరావు, బిఎన్. శిరీష్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిఓఎస్‌లు సమర్పించిన కళాశాల యొక్క సిలబస్, అటానమస్ పరీక్ష విధానం, సర్టిఫికెట్ కోర్సులతో పాటు అడ్మిషన్ ప్రక్రియ,కళాశాలకు సంబంధించిన అన్ని అకాడమిక్ అంశాలపై చర్చించి,విధి విధానాలను రూపొందించి ఆమోదించారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డా. వెంకట్ ఈశ్వర్, డా. ఆర్. లావణ్య, కళాశాల దివీని డా. కుమారస్వామి, అటానమి కోఆర్డినేటర్ బిఎస్ఎస్‌పి రాజశేఖర్, అకాడమిక్ కౌన్సిల్ మెంబర్ సెక్రటరీ వై. శ్రీధర్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. పి. పద్మజ మరియు కళాశాలలోని అన్ని శాఖల అధ్యక్షులు, అకాడమిక్ కౌన్సిల్ మెంబర్స్ పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఉద్యమకారులు తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చ

'తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక సమావేశం

ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి టి.ప్రఫుల్‌రాంరెడ్డి,

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక(టియుఎంవి) ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లిలోని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా శిక్షణ తరగతులకు సంబంధించి కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి టి.ప్రఫుల్‌రాంరెడ్డి, కోశాధికారి చంద్రన్నప్రసాద్, వేదిక ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరి ఆవిష్కరించారు. పీర్జాదిగూడ, ఉప్పల్ ప్రాంతంలో జరగబోయే ఉద్యమకారుల శిక్షణ తరగతులలో ఉద్యమకారుల భవిష్యత్‌లో తీసుకోబోయే కార్యక్రమాల గురించి, గత ప్రభుత్వం ఉద్యమకారులకు చేసిన మోసాల గురించి, రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడులు, సనాతన ధర్మాలపై, మతవాదులు చేస్తున్న అసంబద్ధ ప్రచారాలపై, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై శిబిరంలో చర్చిస్తామన్నారు. రాజకీయ నాయకులు, ప్రొఫెసర్‌లు, రచయితలు, నిష్ణాతులైన వక్తలచే ప్రసంగాలుంటటాయన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళావేదిక రాష్ట్ర నాయకులు జె.ఇందిర, పి.ధనలక్ష్మి, బాకారం లావణ్యలతో పాటు అనేక మంది మహిళా ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : టీ.ఎన్

2వ వార్డు గన్‌బజార్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

కంటోన్మెంట్ నియోజకవర్గం 2వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బోర్డు అధికారుల దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం 2వ వార్డులోని గన్‌బజార్ వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు తెలు సుకున్నారు. రోడ్లు,డ్రైనేజీలు, అస్తవ్యస్థంగా ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు.బోర్డు అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ ను పెంచుకోవాలి

-వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు

ప్రసంగిస్తున్న వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

రిలయన్స్ ఫౌండేషన్, విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ డిపార్ట్ మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగే నైపుణ్య శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ప్రభు, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. రాజేంద్ర కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ .....ఈ ఏడు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమంలోని ప్రధాన అంశాలైన సాఫ్ట్ స్కిల్స్, ఎంప్లాయబిలిటీ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థులు ఈ పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి మరియు వారి ఉన్నతికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ శాఖాధిపతి డా. జె.అనితారాణి, శిశీతి కోఆర్డినేటర్ డా. పి. పద్మజ, కళాశాల కెరియర్ గైడెన్స్ కోఆర్డినేటర్ డా.శ్రీనివాస్ గౌడ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అంతం చేయడమే స్వేచ్ఛా లక్ష్యం

సభలో 'లోగో' ను ఆవిష్కరిస్తున్న ఇసిడోర్ ఫిలిప్స్

సైఫాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: తెలంగాణలో మానవ అక్రమ రవాణా అంతం చేయడానికి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో అందరూ కలిసి పనిచేయడానికి ముందుకు రావాలని స్వేచ్ఛా గమనం కూటమి ప్రజలకు పిలుపునిచ్చింది. వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'స్వేచ్ఛా గమనం కూటమి' అవిర్భావ సభలో 'లోగో' ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దివ్య దిశ డైరెక్టర్, ఇసిడోర్ ఫిలిప్స్, టిఎస్ఎల్ఎస్ఎ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరి, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డి.బాలకృష్ణ తదితరుల మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెట్టి చాకిరికి గురవుతున్న వారిని గుర్తించి ఆర్థిక సహాయం, పునరావాసం, ఉపాధి కల్పించాలని వారు స్వచ్ఛంద సంస్థలకు సూచించారు. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 31, 534 మంది బాల కార్మికులు విడుదల చెంది పునరావాసం పొందారని వారు తెలిపారు. బాలకార్మికులకు పునరావాసం కల్పించడంలో ప్రభుత్వానికి సహకరిస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయురాలు ఉమాసుదీర్, ఫౌండేషన్ ఫర్ సస్టైనేబుల్ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.కె. కృష్ణన్, న్యాయవాది మెరకమణి, పీస్ డైరెక్టర్ కె.నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

మాదాపూర్‌లో డ్రగ్స్ స్వాధీనం..నిందితులు అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు, వ్యాపారస్తులనే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. చంద్రనాయక్ తండ సమీపంలో నిందితులను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితల నుంచి 11 గ్రాముల కొకైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మాదాపూర్ పోలీసులకు అప్పగించారు.

బాలాజీనగర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ డివిజన్ బాలాజీ నగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహిద్దీన్ తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. గురువారం బాలాజీ నగర్ లో ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ పర్యటించడంతో కాలనీ అధ్యక్షులు అడిగి మల్లికార్జున్, జనరల్ సెక్రెటరీ సామ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో సిసి రోడ్లు, తాగునీటి పైప్ లైన్ లు, వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరగా వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులను కాలనీకి పిలిపించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించి మాట్లాడారు. కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాలనీలు, బస్తీలలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను



ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. బాలాజీ నగర్ అభివృద్ధి కోసం ఇప్పటికే లక్షలాది నిధులను వెచ్చించడం జరిగిందని, అయినా కాలనీలో సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట కాలనీవాసులు మామిడి వెంకటేష్, సంతోష్, వెంకట్రావు, వెంకటరమణ ఉన్నారు.

రమణాచారి సేవలను ప్రశంసించిన మండలి

-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ప్రపంచంలో ఉన్న తెలుగు సాంస్కృతిక సంస్థలకు సలహాదారు కెవి.రమణాచారి అని అవనిగడ్డ శాసనసభ్యుడు,పూర్వ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్సవాల'లో భాగంగా గద్వాల్ కాశీవిశ్వనాథ్(గద్వాల్ జిల్లా, జోగులాంబ) భాగవతార్‌చే 'పార్వతీ కళ్యాణం' హరికథాగాన అద్భుతంగా సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న తెలుగు సాంస్కృతిక సంస్థలకు ఎటువంటి ఇబ్బందులున్నా నేనున్నా అంటూ వారికి అండగా నిలిచిన వ్యక్తి కెవి.రమణాచారి అని అన్నారు. ప్రాచీన కళారూపమైన హరికథకు తిరిగి పూనరుజ్జీవింపచేయడం సంతోషంగా ఉందన్నారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టి.రజనీ మాట్లాడుతూ ప్రాచీన కళా

హరికథ భాగవతార్ గద్వాల్ కాశీవిశ్వనాథ్‌ను సత్కరిస్తున్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జస్టిస్ టి.రజనీ తదితరులు

రూపాలను ఈ విధంగా పునరుజ్జీవింపచేయడానికి, కళాకారులను ప్రోత్సహించడం విశేషమన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, వేదిక పై విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి.రమణాచారి, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, కె.కృష్ణారావు, సుబ్బారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. హరికథాగానానికి వయోలిన్

ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయం : గోపాల్

గడ్డి అన్నారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గోపాల్, వెంకటస్వామి తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమని ఎమ్మార్పీఎస్ నాయకులు దేవులపల్లి గోపాల్, కొయ్యడ వెంకటస్వామిలు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పై తీర్మానం చేయడం హర్షం వ్యక్తం చేస్తూ వారి ఆధ్వర్యంలో గడ్డి అన్నారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ రావు, బాబు శ్రీనివాస్, ధర్మేందర్, నరసింహ, మహేందర్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి ప్రధాని మోడీ కృషి

ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు సందడి సురేందర్ రెడ్డి, కొప్పుల దినేష్ తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ప్రధాని మోడీ ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని ముసారాంబాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కొప్పుల దినేష్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ ముసారాంబాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొప్పుల దినేష్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ముసారాంబాగ్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధికి నిదర్శనంగా కేంద్ర బడ్జెట్ ఉందని తెలిపారు. దేశ ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ రెడ్డి, యాదగిరి సురేందర్, గౌరా భరత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మల్కాజిగిరి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :

అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో కొనసాగుతున్న ఆర్సీసీ పైపులైన్ నిర్మాణ పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ మరియు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జవహర్ నగర్ లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్‌లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, నారాయణ,మల్లేష్ గౌడ్,జాన్,కేసి రెడ్డి,ముత్యం రెడ్డి,కిషోర్,శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యను అందించాలి : డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి

వనస్థలిపురం

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న శ్రీనాథ్ రెడ్డి

ఫిబ్రవరి6.ప్రభాతవార్త : నేటి సాంకేతిక యుగంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్. యం. శ్రీనాథ్ రెడ్డి అన్నారు. హస్తినాపురం లోని ఈదులకంటి రాంరెడ్డి.గార్డెన్స్ లో గురువారం అనయ్య డిగ్రీ కళాశాలలో సపర్వ 2025 ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే సాధించలేనిది లేదన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభా పాఠావాలను పెంపొంది చుకోవాలన్నా రు. కళాశాల చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ క ళాశాల లో టెక్నాలజీ కి అనుగుణంగా విద్యార్థుల కు విద్యను అందిస్తున్నామన్నారు.అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల కు శ్రీనాథ్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్,ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ కె.నాగమణి వైస్ ప్రిన్సిపాల్ జె.సైదిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సైలెంట్ ఒలంపియాడ్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కె. నాగలక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయురాలు శేషారత్నం తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: జాతీయస్థాయిలో ముంబైలో జరిగిన సైలెంట్ ఒలంపియాడ్ స్పోర్ట్స్ మీట్ లో మలక్ పేట ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ సత్తా చాటారు. మలక్ పేట లోని ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించిన విద్యార్థులను వికలాంగుల సహకార సంస్థ డైరెక్టర్ బి. శైలజ వ్యాయామ ఉపాధ్యాయురాలు శేషారత్నం, పాఠశాల ప్రిన్సిపల్ కె. నాగలక్ష్మీ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ మిట్ లో రన్నింగ్, లాంగ్ జంప్, చెస్, షాట్ పుట్ తదితర పోటీలలో బదిరు ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 6 బంగారు పతకాలు,12 రజిత పతకాలు ,5 కాంస్య పతకాలు సాధించారని ,మొత్తం 23 పతకాలు సాధించి బెస్ట్ రన్నరప్ గా పాఠశాలకు పేరు తీసుకొచ్చారని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు క్రీడల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు శేషారత్నం, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు యుగంధర్, రుక్మిణి, పరిమళ, అబ్దుల్ నజీర్ లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఓట్లు, సీట్లు మావి పెత్తనం అగ్రవర్ణాలదా : కటకం నర్సింగరావు

సమావేశంలో మాట్లాడుతున్న కటకం నర్సింగరావు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: జనాభాలో 50 శాతానికిపైగా ఓట్లు, సీట్లు బీసీలవి ఉన్నప్పటికీ పెత్తనం అగ్రవర్ణాలు చేస్తున్నారని మనఆలోచన వ్యస్థాపకులు, తెలంగాణ బీసీ ఉద్యమనేత,అవేర్ ఫౌండేషన్ చైర్మన్ కటకం నర్సింగ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే వివిధ కుల సంఘల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా గురువారం నాగోల్ మనఆలోచన ప్రధానకార్యాలయనీలో మనఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్‌రావు అధ్వర్యంలో జరిగిన పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమ్మేళనంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన నాయకత్వం ఏర్పడే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ తడక యాదగిరి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ, ఏలే నరేంద్ర స్ఫూర్తితో ప్రతిఒక్కరూ క్రియాశీల పాత్ర పోషించాలని కోరారు. పద్మశాలీలు నమ్మకస్తులు, నిజాయితీ పరులని, బిసి ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు చిలువేరు కాశీనాథ్, ఆల్ ఇండియా వివర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశం, పద్మశాలి అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు భూర శంకర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు బాస శ్రీధర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివిధ కులవృత్తులలో ఉన్న బీసీలు ఐకమత్యం ద్వారానే చట్టసభల్లో తగిన ప్రాధాన్యతను పొందుతారున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు తమ సత్తాను చాటాలన్నారు. కేవలం రెండు మూడు శాతం ఉన్న అగ్రవర్ణాలు పెత్తనం చేస్తూ బీసీలను అన్ని రంగాలలో అణచివేస్తున్నారని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉద్యమించి స్థానిక సంస్థల్లో విజయం సాధించడంతో పాటు రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సత్తాచాటి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. తడక యాదగిరి, నక్క కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన నాయకులు ఏలే పురేందర్‌నేత, డాక్టర్ గుర్రం నరసింహారావు, చెన్నా శ్రీకాంత్, దింత ఆనందం, గుండెటి శ్రీధర్, పశాల కృష్ణ, గాజుల శ్రీహరి, బాసబత్తిని రాజేశం, పెండం లక్ష్మణ్, తీరాందాస్ యాదగిరి, మాకా సత్యనారాయణ, వడ్డేపల్లి శ్రీధర్, వడ్డేపల్లి రామకృష్ణ, చెరుకు స్వామి, కోమటి సత్యనారాయణ, పుట్ట పాండురంగయ్య, చిక్క చందు, కటకం సుభాష్, రచ్చ శేఖర్, బాలెన్ నరసింహ, ప్రేమ్‌సాగర్, బిక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే ఎస్సీ వర్గీకరణ : పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా అమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణను సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అసెంబ్లీలో బిల్లు పెట్టి అమోదం చేశారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపి మాదిగ జాతి ఔన్నత్యాన్ని పెంచి జాతి అకాంక్షలను నెరవేస్తున్నారని పేర్కొన్నారు. బిల్లుకు మొదటి నుంచి ప్రధాన భూమిక పోషించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా, ఇతర మంత్రులకు ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనుకూలంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, జి.కృష్ణారెడ్డి, బి.సుధాకర్‌రెడ్డి, ఎఆర్‌మోహన్, పసునూరి ప్రకాష్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, యూత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్, మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,జి. విజయ్‌కుమార్, బి.శ్రీకాంత్‌గౌడ్, ఎం.రాజేష్, తుమ్మల దేవిరెడ్డి, అన్వర్‌పాషా, సల్ల ప్రభాకర్‌రెడ్డి, గణేష్‌నాయక్, అప్జల్, బొడిగె మల్లేష్, చంద్రశేఖర్‌రెడ్డి, తుమ్మల రాజేందర్‌రెడ్డి, అల్వాల భాస్కర్, ప్రశాంత్‌రెడ్డి, జనగామ రామకృష్ణ, నవీన్‌కుమార్, భాస్కరెడ్డి, మోహన్‌నాయక్, వెంకటేష్, రాంచందర్, నాగూర్‌బాషా, పీరంబీ, మల్లికార్జున్, సందీప్, భూషన్, పి.భాస్కర్, శ్రీరాములు, జంగయ్య, జలీల్‌పాషా, పూర్ణిమ, బొల్లం నరేష , బాలరాజు, చందు, రాజశేఖర్,అజీమ్, ధర్మేంద్రనాయక్, బాబు, అర్జున్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రేపు బాలాపూర్ సామల మందిర్ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

బాలాపూర్‌లో కృష్ణ శిలలతో నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం : ఇన్‌సెట్లో గర్భగుడిలో కొలువు దీరిన హనుమంతుడు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామ సమీపంలో ఆర్‌సిఐ రోడ్డులోనున్న సామల ఎస్టేట్స్‌లోని సామల పాపిరెడ్డి గార్డెన్స్/సామల మందిరంలో భవ్యమైన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం జరిగి ఏడాది గడుస్తున్న సందర్భంగా ఈ నెల 8వ తేదీ రేపు శనివారం ఆలయ ప్రథమ వారి ్షకోత్సవాన్ని నిర్వహించనున్నారు. హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న బాలాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో సరూర్‌నగర్ మండల ప్రజా పరిషత్ పూర్వ అధ్యక్షుడు, బాలాపూర్ మాజీ పోలీస్ పటేల్ సామల రంగారెడ్డి ఆధ్వర్యంలో యుఎస్ఎ నుండి వచ్చిన ఆయన పెద్ద కుమారుడు సామల ప్రవీణ్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని నిర్మించారు. అరుదైన కృష్ణ శిలలతో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆలయ నిర్మాణ నిపుణులచే నిర్మించిన ఈ ఆలయాన్ని గత ఏడాది ఫిబ్రవరి నెలలో హంపీ పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతీ మహాస్వాముల వారి కరకమలములచే అభ యాంజనేయ స్వామి విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేసి ప్రతిష్టించడం జరిగింది. అప్పట్లో చాలా మంది ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి పూజాదికాలు నిర్వహించారు. అయితే ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన జరిపి సంవత్సరం అవుతున్న సందర్భంగా సామల కుటుంబీకులు శనివారం ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని తలపెట్టారు.

ముస్తాబైన ఆలయం.. ఘనంగా ఏర్పాట్లు

బాలాపూర్ సామల మందిర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఆలయ వ్యవస్థాపకుడు సామల రంగారెడ్డి ఆధ్వర్యంలో సామల ప్రవీణ్‌రెడ్డి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో అలంకరిస్తున్నారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులచే శనివారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, హోమ పూజలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరుపనున్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గ్రామం, కాలనీల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, హనుమాన్ భక్తులు హాజరై స్వామివారికి కృపకు పాత్రులు కావాలని మాజీ ఎంపిపి, ఆలయ వ్యవస్థాపకుడు సామల రంగారెడ్డి కోరారు.

క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి : మాజీ ఎంపి హన్మంతరావు

సత్యసాయి స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు, కార్పొరేటర్ చేతన తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : క్రీడలతో అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హన్మంతరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 6వ ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్స్‌మీట్ -2025 వేడుకలను కార్పొరేటర్ కక్కిరేణి చేతన, మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరవర్ధన్, యశ్వంత్ తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వి.హన్మంతరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు సత్యసాయి విద్యా సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న సత్యసాయి విద్యా సంస్థలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ సత్యసాయి స్కూల్‌లో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత రంగాల్లో రాణించాలని కొనియాడారు. విద్యా సంస్థల చైర్మన్ గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ నేటి నుంచి మూడు రోజుల పాటు ఆగమ్మ మెమోరియల్ క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రిన్సిపల్ వినయ్, మల్లేష్, స్థానిక నేతలు హరీష్, గిరిధర్‌గౌడ్, లక్ష్మణ్, శ్రీ కాంత్‌రావు, పి.హన్మంతరావు, రాజ్‌గౌడ్, ఆవుల సుధాకర్, దారం వెంకటేష్‌గుప్త, సుదర్శన్‌రెడ్డి, యాద ఉపేందర్, అనిల్ గౌడ్, ట్రస్మా అధ్యక్షుడు పర్యాద వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కాలనీలలో జిమ్‌ల ఏర్పాటు : పవన్

కాలనీవాసులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కాలనీ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మానస ఎంక్లేవ్ కాలనీలో గురువారం కార్పొరేటర్ పవన్‌కుమార్ కాలనీవాసులతో కలిసి పార్క్ స్థలాలను పర్యటించారు. మానస ఎంక్లేవ్‌కాలనీలో పార్క్ స్థలంలో నూతన ఓపెన్ జిమ్ మంజూరు చేయించినందుకు కాలనీ వాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానస ఎంక్లేవ్, స్నేహపూరికాలనీ, మోహన్‌నగర్ జనప్రియ, సత్యనగర్‌లో రూ.47 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతికాలనీ అభివృద్ధికి తోడ్పడుతాననీ, నిరంతరం డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో శుభ్రత ఉండేలా చూడాలని శానిటైజేషన్ సూపర్వైజర్ ప్రేమ్ ను ఆదేశించారు. త్వరలోనే నూతన ఓపెన్ జిమ్ పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ పవన్‌కుమార్ కాలనీవాసులకు తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుందర్ నారాయణ, వెంకటరామయ్య, నవీన్, వెంకటేష్, అంజనీ, భాగ్యరేఖ, వెంకటేశ్వరరావు, పద్మ పాల్గొన్నారు.

నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ

జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న నాయకులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ఎల్బీనగర్‌లోని సితార హోటల్ వెనుక భాగంలో సెల్లార్ తవ్వకాల సమయంలో మట్టిదిమ్మలు కూలిపోవడంతో ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోగా, మరొ కూలీ గాయపడిన ఘటనపై విచారణ జరిపి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషాదకర ఘటనకు హయత్‌నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం, బిల్డర్ అభినవ్, కాంట్రాక్టర్ సిద్ధం సాయినాథ్, దర్శన్ అశ్రద్ధ కారణమని ఆయన ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పటీల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతో పాటు మైనింగ్ శాఖ వైఫల్యం కూడా దీనికి కారణమన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టి, ప్రాణాపాయ పరిస్థితులు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలు, కట్టడాలపై జిహెచ్ ఎంసి అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాత రాజు నరసింహ, రమావత్ సక్రునాయక్, పూజారి శ్రీను, బోయపల్లి రాములుగౌడ్, ఎం.మదిలేటి పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

మల్కాజిగిరి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :

ఆశ వర్కర్ల సమస్య పై, మల్కాజిగిరి పి హెచ్ సి కోసం గురువారం మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ను ఆశ వర్కర్లు కలిశారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి పి. హెచ్. సి ను మల్కాజ్గిరి ప్రజలకు సేవలందే విధంగా స్థానికంగా కట్టించాలని కోరారు. అదే విధంగా ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతన్నన్ని అందించాలని, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, హెల్త్ కార్డ్స్ ఏర్పాటు చెయ్యాలని కోరగా, వెంటనే కార్పొరేటర్ శ్రవణ్ చర వాణి ద్వారా ఎంపి ఈటల రాజేందర్‌తో మాట్లాడించడం జరిగింది. విషయాన్నీ శ్రవణ్ లేఖ ద్వారా రాజేందర్ గారికి పంపగా తప్పక ఆశ వర్కర్లకు న్యాయం చెస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో హేమలత, వసంత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలి

మధుయాష్కీకి వినతిపత్రం అందజేస్తున్న వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు.

వనస్థలిపురం. ఫిబ్రవరి.6.ప్రభాతవార్త : వనస్థలిపురం లోని ఎన్. జి.ఓ కాలనిలో గల ప్రభుత్వ గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉందని, వెంటనే నూతన భవనం నిర్మాణం చేపట్టాలిని కోరుతూ స్థానిక ప్రతినిధులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,పి.వి.సోమయాజులు,జైపాల్ రెడ్డి తదితరులు మాజీ.ఎం.పి.,టి.పి.సి.సి .ప్రచార చైర్మన్ మధుయాష్కీ గౌడ్ కు ఆయన కార్యలయంలో వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని అయినప్పటి పనులు కావడ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. నిధులు లాప్స్ అయ్యే పరిస్థితి ఉందని, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ,భవన నిర్మానం జరిగేలా చూడాలని యాష్కి ని కోరారు.

హబ్సిగూడలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : హబ్సిగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ వి.గణేష్ తెలిపారు. హబ్సిగూడ విశాంత్ విహార్ కాలనీ, గ్రీన్‌హిల్స్‌కాలనీ, స్నేహనగర్, వివినగర్, వసంత విహార్ కాలనీ, బృందావన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ